ఆత్మస్థైర్యమే మహిళల ఆయుధం

- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో కలెక్టర్ బదావత్ సంతోష్

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధంపై పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వినోద్, కలెక్టర్ సంతోష్, అధికారులు

హాజీపూర్ : జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, జడ్పీటీసీలు, ఉద్యోగులను సన్మానిస్తున్న జడ్పీ కార్యాలయం సిబ్బంది

మంచిర్యాల అర్బన్, మార్చి 7 : ఆత్మ స్థైర్యమే మహిళల ఆయుధమని, దేశ ప్రథమ పౌరురాలి స్థానంతో పాటు మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్, ఆర్మీ, నేవి, ఎయిర్‌ఫోర్స్, శాస్త్రవేత్తలుగా ఇలా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా సంక్షేమ అధికారి కొట్టె చిన్నయ్య, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు సామాజికంగా ఎంతో తోడ్పాటు అందిస్తున్నారన్నారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన లింగ నిర్ధారణ పరీక్షల నిషేధానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన మహిళా అధికారులు, ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం దివ్యాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన మోటారు సైకిళ్లను పంపిణీ చేశారు.

హాజీపూర్‌లో..

హాజీపూర్, మార్చి 8 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు హాజరై మాట్లాడారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ పలువురు మహిళా జడ్పీటీసీలు, ఉద్యోగులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో గణపతి, కార్యాలయ సూపరింటెండెంట్లు బాలకృష్ణ, సత్యనారాయణ, శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో..

దేశ ప్రగతి మహిళా సాధికారతపైనే ఆధారపడి ఉందని హాజీపూర్ మండల పరిషత్ అధ్యక్షురాలు మందపెల్లి స్వర్ణలత పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎంపీటీసీలను, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ కార్యాలయ సిబ్బందిని శాలువా, మెమొంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి, ఎంపీడీవో మధుసూదన్, ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి, ఈజీఎస్ ఏపీవో మల్లయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దండేపల్లిలో..

దండేపల్లి, మార్చి7: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ అన్నారు. దండేపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవం మహిళా ఉద్యోగులను సన్మానించారు. దండేపల్లి జీపీ కార్యాలయంలో వేడుకల్లో భాగంగా జీపీ కార్యదర్శి శ్రీలత, పారిశుధ్య కార్మికురాలిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ విజయ, ఉద్యోగులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో..

మంచిర్యాల అర్బన్, మార్చి 7 : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లక్ష్మీనగర్‌లోని చైతన్య పాఠశాలలో గురువారం విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అయూబ్, డీన్ రమేశ్, ప్రైమరీ పాఠశాల ఇన్‌చార్జి ఆసియా, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులున్నారు.

తాండూర్ : పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న నాయకులు, అధికారులు

రామకృష్ణాపూర్ : క్యాతనపల్లి మున్సిపాలిటీలో..

అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో.. మహిళలు రాజకీయ, ఆర్థిక, సామాజికంగా అన్ని రంగాల్లో రాణించాలని అంజనీ పుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ అన్నారు. అంజనీపుత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎండీ పిల్లి రవితో కలిసి మాట్లాడారు. అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కిషన్, సంతోష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీ చక్రపాణి అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో అడ్వొకేట్ శిల్ప, మహిళా సాధికారత విభాగం కో ఆర్డినేటర్ ప్రేమలత, నాక్ కో ఆర్డినేటర్ డీ రామకృష్ణ, అధ్యాపకులు కిశోర్ కుమార్, సీహెచ్ శ్రీనివాస్, రాజశేఖరం, జాడి మహేష్ కుమార్, కే రాజయ్య, కనకలక్ష్మి, రసూల్, విద్యార్థులు తదితరులున్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

మంచిర్యాలటౌన్, మార్చి 7: మంచిర్యాల మున్సిపాలిటీలోని ఐదోవార్డుకు చెందిన 20 మంది మహిళా పారిశుధ్య కార్మికులను సన్మానించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకుడు సుదమల్ల అశోక్‌తేజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పెంట రజిత, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు హేమలత, మాజీ కౌన్సిలర్ పూదరి ప్రభాకర్ పాల్గొన్నారు.

మహిళా కార్మికులను మహిళా సన్మానించి, వారి చీరెలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు ఆవునూరి రవి, బొజ్జ శేఖర్, సుదమల్ల కృష్ణ, కొప్పుల తిరుపతి, అక్షయ్, తదితరులున్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, మార్చి 7 : ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ మంత్రి సురేఖతో పాటు మహిళా ఉద్యోగులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్ స్మిత, ఆశ్రమ స్కూల్ హెచ్ఎం లావణ్య, కేజీబీవో ఎస్‌వో హరిత, వైద్య, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భీమారంలో..

భీమారం, మార్చి 7 : మండల కేంద్రంలో మంచిర్యాల లయన్స్‌క్లబ్ గౌతమి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీవో రాధా రాథోడ్‌తో పాటు కార్యాలయ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపల్లి ఎంపీటీసీ పెద్దల రూప, నాయకులు ఉష్కమల్ల చందు, ఉష్కమల్ల సదాశివ, ఉష్కమల్ల శ్రీనివాస్, పోడెటి రవి తదితరులు పాల్గొన్నారు.

తాండూర్‌లో..

తాండూర్, మార్చి 7 : తాండూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మహిళా పారిశుధ్య కార్మికులను జడ్పీటీసీ సాలిగామ బానయ్య, తాండూర్ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో పీ శ్రీనివాస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సిరంగి శంకర్, పెర్క రజిత, మండల కో ఆప్షన్ మెంబర్ రహమత్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి తపాస్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

వేమనపల్లిలో..

వేమనపల్లి, మార్చి 7 : మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో చామనపల్లి పంచాయతీలో మహిళా పారిశుధ్య కార్మికురాలు జాడి విజయను ఎంపీపీ కోలి స్వర్ణలత , జడ్పీటీసీ ఆర్. స్వర్ణలత, ఎంపీవో బాపురావు సన్మానించారు. ఎంపీపీ, జడ్పీటీసీలను ఎంపీవో సన్మానించారు. ఐకేపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్, ఎంపీటీసీ రుద్రభట్ల సంతోష్ కుమార్, ఏపీఎం ఉమారాణి, కో ఆప్షన్ సభ్యుడు జాహెద్ అలీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేశ్, సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శులు , వెలుగు సీసీ శ్రీధర్, శివరాం, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి రూరల్, మార్చి 7 : మండల ఐకేపీ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా సిబ్బంది వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులు డీఆర్డీవో కిషన్ అందజేశారు. అంతకు ముందు రాబోయే పార్లమెంట్ ఎన్నికలు, ఓటింగ్ శాతం పెంపు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్ ఏపీవో రజియా సుల్తానా, ఏపీఎం లలిత కుమారి, సీసీ చారి కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలి..

మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలని ఎంపీపీ గుర్రం మంగా శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మహిళా ఉద్యోగులను పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేల్పుల రవి, ప్యాక్స్ చైర్మన్ ప్రభాకర్‌రావు, ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీపీ బీరయ్య, కో ఆప్షన్ సభ్యుడు నజీరుద్దీన్ పాల్గొన్నారు.

క్యాతనపల్లి మున్సిపాలిటీలో..

రామకృష్ణాపూర్, మార్చి 7: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్‌లో ఠాగూర్ స్టేడియంలో మహిళలకు పాటలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, కమిషనర్ ఎన్. మురళీకృష్ణ ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళా పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్. మురళీకృష్ణ, వైస్ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, మార్చి 7: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఎంపీడీవో సరోజ, మహిళా పంచాయతీ కార్యదర్శులు, ను, ఈజీఎస్ సిబ్బందిని సన్మానించారు. సూపరింటెం డెంట్ దేవేందర్‌రావు, ఎంపీవో ప్రసాద్, ఈజీఎస్ ఏపీవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సెమినార్‌లో ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా, వైస్ ప్రిన్సిపాల్ గంగయ్య, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పుస్తకాలు విరాళం

కోటపల్లి, మార్చి 7 : కోటపల్లి గ్రంథాలయానికి పనకంటి కపిల్ కుమార్ కుమారుడు చరణ్ కార్తికేయ పుట్టిన రోజు సందర్భంగా గురు వారం పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం అవసరమైన రూ. 8 వేల విలువైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌చార్జి మురళి, మాజీ ఎంపీటీసీ రాగం స్వామి, రాళ్లబండి శ్యామ్‌సుందర్, బైస మధూకర్, కొట్టె రాఘవేందర్, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

మంచిర్యాల అర్బన్, మార్చి 7 : ప్రపంచ ప్లంబర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 11న ఎఫ్‌సీఐ ఫంక్షన్ హాలులో జరిగే జిల్లా మహాసభ పోస్టర్లను గురు వారం జిల్లా లేబర్ కార్యాలయంలో లేబర్ ఆఫీసర్ రామ్మోహన్‌రావు, సత్యనారాయణ, జిల్లా ప్లంబర్ అసోసియేషన్ నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పొట్టాల మల్లేశ్, ప్రధాన కార్యదర్శి ఆట్ల ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు సీహెచ్ రాజకుమార్, కార్యవర్గ కార్యదర్శి షేర్ల కనకరాజు, రాజు, శ్రీధర్, నరేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ తోటల పరిశీలన

కాసిపేట, మార్చి 7 : కాసిపేట మండలంలోని కొండాపూర్ శివారులో ఆయిల్ పామ్ మొక్కల్ని 90 శాతం రాయితీపై సాగు చేస్తున్న ఆయిల్ తోటలను వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో వందన, మ్యాట్రిక్స్ కంపెనీ సీఈవో ఉదయ్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ సీహెచ్ సుప్రజ, మాట్రిక్స్ ఫీల్డ్ ఎగ్జిక్యూటీవ్ బీ రాము, ఏఈవో అంజలి, రైతులు చెల్ల రమేశ్, మాటేటి వెంకట చారి పాల్గొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

లక్షెట్టిపేట, మార్చి 7: మండలంలోని దౌడేపల్లి గ్రామానికి చెందిన సొప్పరి సత్తయ్య(61) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సత్తయ్య కొన్నిరోజులుగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం పొలం సమీపంలోని చెరువుకట్టపై మద్యంలో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుళ్లున్నారని భార్య గంగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నాడు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల కొరకు...
GST 5% వర్తించును
కంప్యూటర్: 91827 77676, ఆఫీస్: 91827 77679
ఆఫీస్: 91827 77671, 91827 77677

ఓటరు అవగాహన ర్యాలీ

అవగాహన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ సంతోష్

జైపూర్, మార్చి 7: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో గురువారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన స్వీప్ కార్యక్రమానికి కలెక్టర్ బదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం తహసీల్ కార్యాలయం వద్ద మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీలను అధికారులతో కలిసి పరిశీలించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో వేణుగోపాల్, ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ వనజా రెడ్డి, ఏపీఎం రాజ్‌కుమార్‌తో పాటు ఇతర అధికారులున్నారు.

ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

నస్పూర్, మార్చి 7 : రానున్న పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం నస్పూర్ కలెక్టరేట్‌లో మంచిర్యాల, చెన్నూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు రాములు, చంద్రకళతో కలిసి రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

కూలీలకు వంద రోజుల పని కల్పించాలి

జైపూర్, మార్చి 7: జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు 100 రోజులు పని కల్పించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం మండలంలోని ముదిగుంటలో ఉపాధిహామీ పనులను డీఆర్డీవో కిషన్‌తో కలిసి పరిశీలించారు. ఎండల దృష్ట్యా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి దత్తు, ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

చెన్నూర్ రూరల్, మార్చి 7: చెన్నూర్ గోదావరి రోడ్డు నుంచి ఎల్లమ్మ గుడి వరకు రూ.15 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణానికి చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి గురువారం శంకుస్థాపన చేసి, రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో వివేక్ ప్రత్యేక పూజలు చేశారు. చెన్నూర్ గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట మాజీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే నాల్లాల ఓదెలు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు మూల రాజిరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు కుర్మ అశోక్ గౌడ్, ఉపాధ్యక్షుడు మోహన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మైదం రవి, పెద్దింటి శ్రీనివాస్, సుశీల్, గౌడ సంఘం సభ్యులు, గీతా కార్మికులు తదితరులున్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

లక్షెట్టిపేట, మార్చి 7: ప్రతి ఒక్కరూ కచ్చితంగా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లక్షెట్టిపేట సీనియర్ సివిల్ జడ్జి అర్పితా మారం రెడ్డి అన్నారు. లక్షెట్టిపేట న్యాయస్థానం ఆవరణలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. పలు చట్టాలపై ప్రజలు, కక్షిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్ తదితరులున్నారు.

11 నుంచి కుష్టుపై ఇంటింటా సర్వే

మంచిర్యాల ఏసీసీ, మార్చి 7: కుష్ఠు వ్యాధి నిర్మూలన ఉద్యమంలో భాగంగా ఈ నెల 11 నుంచి 24 వరకు జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఇంటింటికి వెళ్లి ఆశకార్యకర్తలు సర్వే నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో జీ.సుబ్బారాయుడు అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో డీఎంహెచ్‌వో కార్యాలయంలో వైద్యాధికారులు, సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు.

చోరీ కేసులో ముగ్గురి అరెస్ట్

శ్రీరాంపూర్, మార్చి 7 : శ్రీరాంపూర్, బెల్లంపల్లి, జైపూర్, రామకృష్ణాపూర్‌లో వైన్‌షాప్‌లలో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ బన్సీలాల్ పేర్కొన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వైన్‌షాపులలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న శివ్వారం గ్రామానికి చెందిన దుర్గం నందు, మంచిర్యాలకు చెందిన గుండేటి రాకేశ్, మంచిర్యాల తెలంగాణ వాడకు చెందిన కోట సంజీవ్‌ను సున్నంబట్టి వాడలో పట్టుకున్నామని పేర్కొన్నారు. వారి వద్ద రూ. 71,000ల నగదు, మొబైల్ ఫోన్, మోటర్ సైకిల్, 10 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపించామని పేర్కొన్నారు. దొంగలను పట్టుకున్న కానిస్టేబుళ్లు శ్రీనివాస్, సురేశ్, రవిని ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

దండేపల్లి, మార్చి7: దండేపల్లి మండలంలోని రెబ్బెన్‌పెల్లి గ్రామంలో కట్కం శ్రీనివాస్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 12 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పాల్, రెవెన్యూ, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఉన్నారు.

మొరం అక్రమ రవాణాను అడ్డుకున్న అధికారులు

భీమారం, మార్చి 7 : సర్వే నంబర్ 138లో అక్రమంగా మొరం తవ్వకాలను రెవెన్యూ అధికారులు గురువారం అడ్డుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం 138 సర్వే నంబర్‌లో బృహత్‌పల్లె ప్రకృతి వనానికి 10 ఎకరాలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి భూమిని కేటాయించింది. కొంత మంది 4 ఎకరాల్లో క్రీడామైదానం పేరుతో జేసీబీ ద్వారా 15 ట్రాక్టర్లతో మట్టిని తరలించారు. అది తెలుసుకున్న రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. దీనిపై తహసీల్దార్ సదానందం మాట్లాడుతూ మొరం తవ్వకాలకు అనుమతులు లేవని, 138 సర్వే నంబర్‌లో మైదానానికి అనుమతి ఇవ్వలేదని తెలిపారు.

వేతనాలు వెంటనే చెల్లించాలి

నస్పూర్, మార్చి 7 : నేషనల్ హెల్త్ స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మూడు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ డీఎంహెచ్‌వో కార్యాలయం సూపరింటెండెంట్ విశ్వేశ్వర్‌రెడ్డికి, ఏవో రాజేశ్వర్ రావుకు గురువారం ఏఐటీయూసీ ఈ కార్యక్రమంలో రాజు, అప్సర, హరీశ్, ప్రతిజ్ఞ , మహేందర్, సందీప్, నవ్యశ్రీ, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆ కార్మికులను విధుల్లోకి తీసుకోవడం కుదరదు

- కలెక్టర్ బదావత్ సంతోష్

మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్ బదావత్

బెల్లంపల్లి, మార్చి 7 : పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా తీసుకున్న 21 మంది కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవడం కుదరదని కలెక్టర్ సంతోష్ బదావత్ స్పష్టం చేశారు. మున్సిపల్ మీటింగ్ హాల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత అధ్యక్షతన గురువారం నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి ఆయన ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో కలిసి హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీలో 94 మందికి మాత్రమే వేతనాలు చెల్లించడానికి బడ్జెట్ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ తొలగించిన 21 మందిని తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి తన వంతు కృషి చేస్తానని దాటవేశారు. రూ.18.96 కోట్ల అంచనాతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. సమావేశానికి ముందు మాజీ కౌన్సిలర్ తోడే వంశీకృష్ణారెడ్డి మృతికి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోపు మల్లారెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభం

మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్, కలెక్టర్ బదావత్ సంతోష్ గురువారం ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ రూ. 10 లక్షలతో నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు.

క్యాతనపల్లి మున్సిపల్ బడ్జెట్ సమావేశం

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్, అదనపు కలెక్టర్ రాహుల్

రామకృష్ణాపూర్, మార్చి 7: క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రత్యేక బడ్జెట్ సమావేశం చైర్‌పర్సన్ జంగం కళ అధ్యక్షతన మున్సిపాలిటీ పరిధిలోని ఎం.ఎన్.ఆర్ గార్డెన్‌లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో 2023-24 సవరణ బడ్జెట్, 2024-25 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్ ఎజెండాను జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సీహెచ్ అనితాదేవి వివరించారు. సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మున్సిపాలిటీలో చేయబోయే అభివృద్ధి పనులను వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాహుల్, కమిషనర్ ఎన్. మురళీకృష్ణ, వైస్ చైర్మన్ అర్రం విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, రెవెన్యూ అధికారి పీ కృష్ణప్రసాద్, జేఏవో అనితాదేవి, అచ్యుత్, మున్సిపల్ సహాయక ఇంజినీర్ ఏ. అచ్యుత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఈ వసంత్, జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెం